# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 266 | హైదరాబాద్ | బుధవారం 12 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-


# పంజాబ్ సీఎంగా కేజ్రీవాల్?

-లూధియానా ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం



ప్రజాక్షేత్రం): న్యూఢిల్లీ, ఫిబ్రవరి11:

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్ ముఖ్యమంత్రి కావాలని యోచిస్తున్నారా? అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. త్వరలో లూధియానాలో జరగబోయే ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి, మాన్‌ను తప్పించి... కేజ్రీవాల్ పంజాబ్ సీఎం అయ్యే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని కపుర్తలా హౌస్‌లో పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ సమావేశమయ్యారని ప్రచారం జరుగుతోంది. ఢిల్లీ ఎన్నికలపై సమావేశం నిర్వహించారని పైకి చెబుతున్నా కేజ్రీవాల్ మనసులో మాట పంజాబ్ సీఎం పదవేనని రాజకీయ వర్గాలంటున్నాయి. ఒకవేళ పంజాబ్ సీఎం పదవి కాదనుకున్న పక్షంలో పార్టీని కాపాడుకునే క్రమంలో కేజ్రీవాల్ రాజ్యసభకు వెళ్లేందుకు అవకాశముంది. ఆప్‌నకు 10 మంది రాజ్యసభ ఎంపీలు, ముగ్గురు లోక్‌సభ ఎంపీలున్నారు. పంజాబ్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సందీప్ పాఠక్‌తో రాజీనామా చేయించి ఆయన స్థానంలో పోటీ చేసే అవకాశముంది.

# టెక్నాలజీ హైదరాబాద్

- జీసీసీలను గ్లోబల్ వాల్యూ యాడెడ్ సెంటర్లుగా మార్చుతాం
- ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారే సత్తా తెలంగాణకు ఉంది
- టెక్నాలజీ ఆవిష్కరణలకు హబ్‌గా మార్చేందుకు కృషి
- హైసియా కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):

టెక్నాలజీ అంటేనే ప్రపంచం హైదరాబాద్ వైపు చూసేలా తీర్చిదిద్దడమే సీఎం రేవం త్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఐ టీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం హెచ్ఐసీసీలో జరిగిన 32వ హైసియా నేషనల్ సమ్మిట్ అండ్ అవార్డుల కార్యక్రమానికి ఆయన ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు హబ్ గా హైదరాబాద్‌ను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇ ప్పుడు మరో అడుగు ముందుకేసి వాటిని గ్లోబల్ వాల్యూ సెంటర్లు(జీవీసీ)గా మార్చాలని సంకల్పించినట్లుగా వివరించారు. ఈ జీవీసీలు తెలంగాణను ముఖ్యంగా హైదరాబాద్ కు అదనపు విలువను జోడించి ప్రపంచ టెక్నాలజీ పటంలో అత్యున్నత స్థాయికి చేర్చుతాయన్నారు. తెలంగాణ ఐటీ రంగం వార్షిక వృద్ధి రేటు 13 శాతం పైచిలుకు, ఐటీ ఎగుమతుల విలువ 32 బిలియన్ డాలర్లు, దేశీయ ఐటీ అవుట్ పుట్ 5 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారే సత్తా తెలంగాణకు ఉందన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలు చేస్తుందన్నారు.



# రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు, సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా! : మంద కృష్ణ మాదిగ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంద కృష్ణ మాదిగ భేటీ
- రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తానని సీఎం చెప్పారన్న మంద కృష్ణ
- ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోందని వ్యాఖ్య

హైదరాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా తానూ అండగా ఉంటానన్నారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి భాగస్వామ్యమయ్యారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేశారన్నారు. మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి,

# తెలంగాణలో బీర్ల ధరలు పెరిగాయి

- ప్రతినెలా ఎక్సైజ్ శాఖకు రూ.300 కోట్ల అదనపు ఆదాయం
- బీర్ల ధరలను 15 శాతం పెంచుతూ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ
- బీర్ల ధరలు పెంచాలని లిక్కర్ కంపెనీలు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్
- రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని లిక్కర్ ధరల నిర్ణయ త్రిసభ్య కమిటీ

హైదరాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):

పస్తుతం రాష్ట్రంలో బీర్ల ధరలు పెరగడంతో లైట్ బీరుపై సుమారుగా రూ.30లు, స్ట్రాంగ్ బీరుపై రూ.40లు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం



బీర్ల ధరలను 15 శాతం పెంచుతూ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేయడంతో పెరిగిన ధరలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఒక్క బీర్ల కేస్ మీద 15 శాతం బేసిక్ ధర పెంచితే, దానికి కనీసం రూ. 250 నుంచి రూ. 280 వరకు వ్యాట్, ఎక్సైజ్ సుంకంతో పాటు వివిధ రకాల పన్నులు జత కలుస్తాయి.

# ప్రజలే బుద్ధి చెప్పాలి

- ఫిరాయించిన పార్టీ ఎంఎల్ఎల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవు
- ఈసారి వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు
- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు
- కెసిఆర్‌ను కలిసిన తాటికొండ రాజయ్య
- బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న పలువురు నేతలు

పార్టీ మారిన ఎంఎల్ఎలకు ప్రజలే సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండలం, ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో జనగామ జిల్లా, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎంఎల్ఎ, మాజీ డిప్యూటీ



సిఎం తాటికొండ రాజయ్య నియోజకవ ర్గ ప్రజా ప్రతినిధులతో మంగళవారం కెసిఆర్‌తో సమావేశమయ్యారు.

# డిఎస్‌సి 2008 అభ్యర్థులకు గుడ్ న్యూస్

- ఒకటి రెండు రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి
- హైకోర్టు ఆదేశాల మేరకు 1,382 మందికి అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిలో నియామకం
- త్వరలో విద్యాశాఖ ఉత్తర్వులు జారీ
- వెంటనే ఆయా జిల్లాల్లో అభ్యర్థులకు జిల్లా విద్యా శాఖాధికారులు పోస్టింగులు
- 2008లో నోటిఫికేషన్‌లో డిఎడ్ అభ్యర్థులతో భర్తీ




ఏళ్ల తరబడి నియామకాల కోసం ఎదురు చూస్తున్న డిఎస్‌సి 2008 అభ్యర్థులకు ఒకటి రెండు రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి కానున్నది. హైకోర్టు ఆదేశాల మేరకు 1,382 మందికి అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తూ త్వరలో విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయనున్నది. విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే ఆయా జిల్లాల్లో అభ్యర్థులకు జిల్లా విద్యాశాఖాధికారులు పోస్టింగులు ఇవ్వనున్నరు.

# రెప్పపాటు కూడా కరెంటు పోవద్దు

- అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధం
- 1912 నెంబర్ వినియోగదారులందరికీ చేరాలి
- ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు
- విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):

రానున్న వేసవి లో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డి ప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు అన్నా రు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ సచివాలయంలో ఎస్‌పీడీసీఎల్ పరిధిలోని వి ద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్ర ణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించా రు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రా నున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరా యం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సు న్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అం శాన్ని దృష్టిలో పెట్టుకుని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు.

# కెటిఆర్ తన చెల్లి కవితను చూసి నేర్చుకోవాలి:మంత్రి కొండా సురేఖ

- సర్వే, ప్రొఫార్మాలో ఎక్కడ తప్పులు జరిగాయో కెటిఆర్ చెప్పాలని మంత్రి డిమాండ్
- గత పదేళ్లలో దేవాదాయ శాఖ భూములు కబ్జా
- కాళేశ్వరంలో కుంభాభిషేకం చేయక 42 ఏళ్లు అవుతుందని గుర్తు చేసిన మంత్రి
- న్యాయపరంగా ఇబ్బంది లేని దేవాదాయ శాఖ భూములను మొదటి దశలోనే సర్వే
- దేవర యాంజాల్‌లో దేవాదాయ శాఖ భూమిని కబ్జా



కులగణన రీ సర్వే చేయాలంటున్న కెటిఆర్, తన చెల్లి కవితను చూసి నేర్చుకోవాలని మంత్రి కొండా హితవు పలికారు. కానీ, రీ సర్వే చేయాలంటే ముందు కెటిఆర్ దరఖాస్తు చేసుకోవాలని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. సర్వే, ప్రొఫార్మాలో ఎక్కడ తప్పులు జరిగాయో కెటిఆర్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. మంత్రి కొండా సురేఖ మంగళవారం విలేకరులతో చిట్‌చాట్ చేశారు.

# టెక్నాలజీ హైదరాబాద్

గ్లోబల్ హబ్ మార్చేందుకు కృషి : గ్లోబల్ ఇన్నోవేషన్, డిజిటల్ ట్రాన్స్ ఫార్మేషన్ లో హైదరాబాద్ గ్లోబల్ లీడర్ గా ఉందన్నారు. హైదరాబాద్ ను సెమీ కండక్టర్స్, డీప్ టెక్ సొల్యూషన్స్ లోనూ గ్లోబల్ హబ్ మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో 1500కు పైగా ఐటీ కంపెనీలున్నాయని, వీటిలో 15 లక్షల మంది పనిచేస్తున్నారన్నారు. వీరిలో 3 లక్షల మంది ఏఐ నిపుణులు, లక్ష మంది చిప్ డిజైనర్లు ఉన్నారని వివరించారు. టెక్నాలజీ పరంగా రోజుకో కొత్త ఆవిష్కరణ తెరపైకి వస్తుందని, ఇలా కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

టెక్నాలజీ ఆవిష్కరణలకు హబ్ గా తెలంగాణను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని ఐటీ నిపుణులను కోరారు. అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్న ఏఐ సాయంతో పౌర సేవలను తెలంగాణ ప్రజల ముంగిటకే చేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ తదితర అధునాతన సాంకేతిక టెక్నాలజీలకు హబ్ గా తెలంగాణను మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదువ లేదని, అదే మా ఆస్తి అని అన్నారు. పెట్టుబడులు హైదరాబాద్ కే పరిమితం చేయకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నామన్నారు.

పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టాలి : గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరారు. విదేశాలకు ముడి వస్తువులు, విడి భాగాలు సరఫరా చేయడానికే పరిమితం కాకుండా ఇక్కడే అంతిమ వినియోగ వస్తువు(ఫైనల్ గూడ్) తయారయ్యేలా చూడటమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడం, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతోనే ఆగిపోమని, ఏఐ లాంటి అత్యాధునిక సాంకేతి టెక్నాలజీని సామాన్యుడి ఉపయోగపడేలా చేయడమే లక్ష్యమని వివరించారు. ఏఐ వల్ల రైతులు, చిరు వ్యాపారులు, విద్యార్థులు ప్రయోజనం పొందేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు.

ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయంటూ మనందరిలో భయం నెలకొందన్నారు. ఇదంతా నాణేనికి ఓవైపేనని, మరోవైపు ఇదే ఏఐ కొత్త అవకాశాలను సృషిస్తుందన్నారు. సాంప్రదాయబద్ధంగా ఆలోచించకుండా కొత్తగా ఆలోచించాలని సూచించారు. తెలంగాణలో 3 లక్షల మంది ఏఐ నిపుణులు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో టెక్నాలజీ పరంగా అత్యున్నత ఉద్యోగాలు సాధించేలా లక్ష మందిని తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందేలా, ఎస్టీపీఐ హైదరాబాద్ డైరెక్టర్ మెస్సీ కవిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీర్ల ధరలు పెరిగాయి

దీంతో రూ.150 ఉన్న లైట్ బీరు రూ.180లు, రూ.160 ధర ఉన్న స్ట్రాంగ్ బీరు ధర రూ.200 వరకు పెరిగింది. పెరిగిన ధరల నేపథ్యంలో తెలంగాణలో ఒక్కో లైట్ బీర్‌పై 30 రూపాయలు, స్ట్రాంగ్ బీరుపై 40 రూపాయల ధర పెరిగింది.

అంతేకాదు పాత స్టాక్ ఉంటే వాటిపై ఎమ్మార్పీ లేబుల్స్‌ను కూడా మార్చి పెంచిన రేటుకు అమ్మాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. రాష్ట్రంలో మద్యం ధరలను ప్రధానంగా బీర్ల ధరలు పెంచాలని లిక్కర్ కంపెనీలు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర మద్యం మార్కెట్లో దాదాపు 60 శాతం వాటా ఉన్న మల్టీనేషనల్ బీర్ల కంపెనీ తమకు ప్రస్తుతం చెల్లిస్తున్న బేసిక్ ధర మీద కనీసం 30.1 శాతం అదనపు ధర చెల్లించాలని కోట్ చేసింది. ఈ కంపెనీ డిమాండ్‌ను మిగతా కంపెనీలు అనుసరించాయి. ఈ నేపథ్యంలోనే రిటైర్డ్ జడ్జి జైస్వాల్ నేతృత్వంలోని లిక్కర్ ధరల నిర్ణయ త్రిసభ్య కమిటీ ధరలను 15 నుంచి 19 శాతం పెంచేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. 15 శాతం బీర్ బేసిక్ ధర పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఇలా తెలంగాణలో బీర్ల ధరలు పెరిగాయి. ప్రస్తుతం రానున్నది వేసవికాలం కావడంతో బీర్ల సేల్స్ మరింత పెరగనున్నాయి. దీంతో ఖజానాకు మరింత ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. బీర్ల రేట్లు పెరగడంతో ప్రతినెలా దాదాపు రూ.300 కోట్ల వరకు అదనంగా ఆదాయం వస్తుందని ఎక్సైజ్ అధికారులు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# కుంభమేళాకు వెళ్లివస్తూ.. అనంతలోకాలకు

నాచారం: హైదరాబాద్ నుం చి కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా నగర వాసులు ఏడుగురు రోడ్డు ప్రమాదంలో దుర్మర ణం పాలయ్యారు. రాంగ్‌రూట్‌లోవచ్చిన సిమెం ట్ లారీ ఢీకొట్టడంతో టెంపో ట్రావెల్స్ (మినీ బ స్సు)లో ప్రయాణిస్తున్న నగర వాసులు మృత్యువాత పడ్డారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్ప ల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్‌కు చెం దిన భక్తులు మహా కుంభమేళాకు బస్సు యా త్రగా నాచారం నుండి బయలుదేరారు. తిరుగుప్రయాణంలో మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్ జి ల్లా సిహెూరా వద్ద మినీ బస్సును రాంగ్ రూట్‌లో వచ్చిన సిమెంట్ లారీ ఢీకొట్టడంతో మినీ బస్సు లో ప్రయాణిస్తున్న 9 మందిలో 7గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు నాచారం వాసులుగా గుర్తించినట్లు మధ్యప్రదేశ్ పోలీసులు నా చారం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మృతుల ఇంటి వద్ద ఒక్కసారిగా విషాదచాయలు అలుముకున్నాయి. నాచారం పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం%ొ% ఈ నెల మహా కుంభమేళా యాత్ర కోసం నాచారం నుండి ఎపి 29డబ్యూ1525 నెంబరు గల మినీ బస్సులో ఈనెల 7వ తేదీ శుక్రవారం నాచారం నుండి 9 మంది ప్రయాణమయ్యారు. రాఘవేంద్రనగర్‌కు చెందిన శశికాంత్ (37) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, కార్తికేనగర్‌కు చెందిన మల్లారెడి (60) కార్తికేయనగర్ కాలనీ ప్రెసిడెంట్ , నాచారం ఎర్రకుంటకు చెందిన బోవరంపేట్ సంతోష్ కుమార్ (47), సరూర్‌నగర్‌కు చెందిన రాజు డ్రైవర్ (38), తార్నాకకు చెందిన సుంకుజు నవీన్ (52), సరూర్‌నగర్ బ్యాంక్ ఆఫ్ బరోబా, లాజిస్టిక్ మేనేజర్ టి.వి ప్రసాద్ (50), 7. గోల్కొండ ఆనంద్ (47), శ్రీరామ్ బాలకృష్ణ (63), 9.రవికుమార్ (59) నిర్వాహకుడు అందరూ కలిసి 7వ తేదీన మధ్యాహ్నం మినీ బస్సులో మహ కుంభవేళాకు నాచారం నుండి ప్రయాణమయ్యారు. కుంభమేళా దర్శనం చేసుకొని అనంతరం తిరుగు ప్రయాణంలో 11 తేదిన మొత్తం తొమ్మిది మంది కలిసి మినీ బస్సులో వస్తున్న సమయంలో మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ వద్ద సిమెంట్ లారీ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో మినీ బస్సులో ప్రయాణిస్తున్న వారిలో ఏడుగురు ప్రయాణికులు మంది మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మిగతా ఇద్దరు అందులో న్యూ మారుతి నగర్ నాగోల్‌కు చెందిన నవీన్ చారి కాలు విరిగిపోయి, నాచారంకు చెందిన బాలకృష్ణకు తీవ్రగాయాలు కావడంతో మధ్యప్రదేశ్ పోలీసులు ఆసుపత్రిలో చేర్పించినట్టు నాచారం పోలీసులు తెలిపారు. మధ్యప్రదేశ్ లో జరిగిన ప్రమాదంలో నాచారం వాసులు మృతి చెందిన విషయం మృతుల కుటుంబాలకు తెలియగానే కాలనీలో ఒక్కసారిగా విషాదచాయలు అలుముకున్నాయి. గాయపడిన వారిలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు అతడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



మృతుల కుటుంబసభ్యుల రోదనకు చుట్టుపక్కల వారు కన్నీటిపర్యంతమయ్యారు. ఉదయం తిరుగు ప్రయాణం చేస్తున్నామని ఇంటికి వచ్చేస్తున్నామని చెప్పిన తమ వారు అనంతలోకాలకు వెళ్లిపోయారని తీవ్ర దుఖంతో మృతుల కుటుంబీకులు రోధించారు. ఘటన విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌తో మాట్లాడి మృతదేహాలను వెంటనే తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఫోన్‌లో ఉప్పల్ మండల అధికారులతో మాట్లాడి వారి కుటుంబసభ్యులతో మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. మృతదేహాలను రేపటిలోగా తెప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. కాగా మృతి చెందిన వారి కుటుంబాలకు ఎంపి ఈటెల్ రాజేందర్, ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని వారు కోరారు.ప్రమాదంలో గాయపడిన వారికి సైతం మెరుగైన చికిత్స అందించే విధంగా ఎప్పటికప్పుడు వారిని పర్యవేక్షించాలని కోరారు.

**సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి**

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా పరిధిలో హైదరాబాద్‌కు చెందిన బస్సు ప్రమాదంపై సిఎం రేవంత్‌రెడ్డి దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం గురించి సిఎం రేవంత్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అదేవిధంగా సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలోని నాచారం నుంచి కొంత మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కుమినీ బస్సులో వెళ్లారు. అయితే, తిరుగు ప్రయాణంలో బజల్‌పూర్ జిల్లా కేంద్రానికి 65 కి.మీ. దూరంలో ఉన్న సిహెూరా పట్టణ శివారులో ఈ మినీ బస్సును ఎదురుగా వన్‌వేలో వస్తున్న ట్రక్కు బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బస్సులో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పలువురు మంత్రులు, పిసిసి అధ్యక్షుడు సైతం మృతులకు సంతాపం తెలియచేశారు.

# రెప్పపాటు కూడా కరెంటు పోవద్దు

వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు.

విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం కోరారు.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌సి 2008 అభ్యర్థులకు గుడ్ న్యూస్

హైకోర్టులో విచారణ సందర్భంగా 1,382 మంది డిఎస్‌సి 2008 అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తామని విద్యాశాఖ న్యాయస్థానానికి తెలిపగా, తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు నియామక ప్రక్రియ పూర్తి చేసేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతున్నది.

2008లో నోటిఫికేషన్‌లో డిఎడ్ అభ్యర్థులతో భర్తీ కాగా మిగిలిన 2367 పోస్టులను అర్హత సాధించిన బి.ఇడ్ అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా కాంట్రాక్ట్ పద్ధతిన నియమించాలని హైకోర్టు గత ఏడాది ఫిబ్రవరిలో ఆదేశాలు జారీ చేసింది. 2367 మందికిగాను 1382 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలకు ఆసక్తి చూపారని, ఎంఎల్‌సి ఎన్నికల నియమావళి రావడంతో నియామకాలకు కొంత గడువు కావాలంటూ హైకోర్టును ప్రభుత్వం గడువు కోరింది. ఎన్నికల నియమావళి కోర్టు ఉత్తర్వుల అమలుకు అడ్డంకి కాదని వాటిని అమలు చేయాల్సిందేనంటూ గత వారం తేల్చి చెప్పడంతో విచారణకు హాజరైన విద్యాశాఖ కమిషనర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు వివరణ ఇచ్చారు.

# కెటిఆర్ తన చెల్లి కవితను చూసి నేర్చుకోవాలి:మంత్రి కొండా సురేఖ

ఈ సందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ ఎమ్మెల్యేలలో అసంతృప్తి ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా అసంతృప్తి అనేది తనకు తెలియదని, ఈ విషయంలో తాను ఎవరినీ ప్రోత్సహించడం లేదని మంత్రి పేర్కొన్నారు. దేవాదాయ శాఖలో ఉద్యోగుల కొరత ఉందని, అడ్మినిస్ట్రేషన్‌కు ఇబ్బంది అవుతున్నందు వల్ల ఈఓలుగా రెవెన్యూ ఉద్యోగులను తీసుకుంటున్నట్లు మంత్రి కొండా తెలిపారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులను తీసుకోవడం కొత్తేమీ కాదని ఆమె పేర్కొన్నారు.

**గత పదేళ్లలో దేవాదాయ శాఖ భూములు కబ్జా**

రాష్ట్రంలో ఎక్కడెక్కడ కుంబాభిషేకాలు చేయాలో అధికారులను జాబితా తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు మంత్రి తెలిపారు. కాళేశ్వరంలో కుంభాభిషేకం చేయక 42 ఏళ్లు అవుతుందని మంత్రి గుర్తు చేశారు. గత పదేళ్లలో దేవాదాయ శాఖ భూములు కబ్జా అయ్యాయని మంత్రి తెలిపారు. న్యాయపరంగా ఇబ్బంది లేని దేవాదాయ శాఖ భూములను మొదటి దశలోనే సర్వే చేయాలని అదేశించినట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఈ సర్వేలు చేయడానికి వెళ్లిన సర్వేయర్ల దాడులు జరిగినట్టు ఎక్కడా ఫిర్యాదులు అందలేదని మంత్రి పేర్కొన్నారు.

దేవర యాంజాల్‌లో దేవాదాయ శాఖ భూమిని కబ్జా చేశారని గతంలో బిజెపి నేత ఈటెల రాజేందర్ పై వచ్చిన ఆరోపణలపై మంత్రి కొండా సురేఖ స్పందిస్తూ త్వరలోనే దానిపై విచారణ జరుగుతుందని మంత్రి తెలిపారు. కులగణనతో పాటు బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని బిఆర్ఎస్ నేతలు తమపై విమర్శలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ల విలువ ఇప్పుడే అర్థం కాదని వాటిని అమలు చేశాక దానివల్ల ఎంత లాభం ఉంటుందో అందరికీ అర్థమవుతుందని మంత్రి పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగాలు, ఇతర అంశాల్లో బిసిలకు న్యాయం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు.

# ప్రజలే బుద్ధి చెప్పాలి

కెసిఆర్ స మక్షంలో పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ సిఎం మాట్లాడు తూ..తమ పార్టీ గుర్తుతో గెలిచి ఇతర పార్టీల్లోకి వెళ్లిన ఎంఎల్‌ఎల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని అన్నారు. ఆ ప్రజాప్రతినిధులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో సైతం ఉప ఎన్నిక రావడం తథ్యమని అన్నారు. పార్టీ మారిన కడియం శ్రీహరి ఓడిపోయి.. రాజయ్య ఎంఎల్‌ఎగా గెలవడం ఖాయమని కెసిఆర్ జోస్యం చెప్పారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఎ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. ఈ నెల 15వ తేదీన తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో తమ నియోజకవర్గం నుంచి సుమారు వెయ్యి మంది కార్యకర్తలు, మండల నాయకుల చేరికల కార్యక్రమం ఉంటుందని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్, ధర్మసాగర్ మాజీ జడ్‌పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు తదితర నాయకులు కెసిఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. వీరిని మాజీ సిఎం సాదరంగా స్వాగతించారు.

# రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు, సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా! : మంద కృష్ణ మాదిగ

సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక సిఫార్సులపై, ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల అంశంపై చర్చించారు. అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా తమ పోరాటం కొనసాగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలకు న్యాయం చేసేలా జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం చేయకుండా ఆమోదించారని ఆయన అన్నారు. రిజర్వేషన్ శాతం విషయంలో మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కులాల చేర్పులు, మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందించినట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. తాము మొదటి నుండి ఏబీసీడీ వర్గీకరణ కోసమే పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణను 4 గ్రూపులుగా చేయాలని కోరినట్లు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీ గ్రూపులో ఉన్న వర్గాన్ని మొదటి గ్రూపులో చేర్చారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణలోని లోటుపాట్లను ముఖ్యమంత్రి సరిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మల్లారెడ్డి గూడ అక్రమ ఫామ్ హౌస్ పై అధికారులు నిర్లక్ష్యం

**-యధావిధిగా సాగుతున్న ఫామ్ హౌస్ నిర్మాణం.**

**-మల్లారెడ్డి గూడ కార్యదర్శి చెప్పినా కూడా వినని నేపథ్యం.**




**చేవెళ్ల,ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
మంగళవారం ప్రజాక్షేత్రం దినపత్రికలో అక్రమంగా నిర్మిస్తున్న ఫామ్ హౌస్ అనే కథనాన్ని రాశారు. దీనిపై ఎటువంటి స్పందన లేకపోగా ఫామ్ హౌస్ కాంట్రాక్టర్ నిర్మాణ పనులు యధావిధిగా జరిపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మల్లారెడ్డి గూడలో జరుగుతున్న అక్రమ ఫామౌస్ నిర్మాణం యధావిధిగా కొనసాగుతుంది. చేవెళ్ల మండల టౌన్ ప్లానింగ్ అధికారులు,ఎంపీఓ దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. గ్రామ కార్యదర్శి పనులు ఆపాలని చెప్పిన వినకుండా, ఫామ్ హౌస్ కాంట్రాక్టర్ అధికారులు చెప్పిన వినకుండా దౌర్జన్యంగా పనులు చేపడుతున్నారు అని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై అధికారులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**-వనపర్తి జిల్లా కేంద్రం శివారులో వీరాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**




**వనపర్తి,ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
ఖిల్లా గణపురం మండల పరిధిలోని గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామిని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని,మున్ముందు కూడా మరింత అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం వనపర్తి జిల్లా కేంద్రం శివారులో గల బాలనగర్ లో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య,సామ్య నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,నాయకులు నందిమల్ల అశోక్,తిరుమల్ సూర్యవంశం గిరి,చిట్యాల రాము,ఆలయ కమిటీ సభ్యులు గూడూరు వెంకటయ్య,బండారి మురళి, ఎరుకల బాలస్వామి,బక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద శక్తులారా ఖబర్దార్

**- చిలుకూరి ప్రధాన అర్చకులు రంగరాజన్ గారిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- దాడి చేసిన వారిని కఠినంగా రక్షించాలి**

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి**



**మొయినాబాద్, ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం)**
చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ పైన కొంతమంది మతోన్మాద శక్తులు మత పిచ్చి ఆర్ఎస్ఎస్ గుండాలు దాడి చేసిన తీరును భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని మంగళవారం చిలుకూరు లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మతాలకు తావు లేదని ఎవరైనా ఏ మతంలోనైనా ఉండొచ్చు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు అని రాజ్యాంగంలోనే లిఖించబడిందని ఆర్ఎస్ఎస్ మూకలు దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒకచోట దాడులు చేస్తున్నాయని ఇలాంటి దాడులు చేసే వ్యక్తులపైన కఠినమైన చట్టాలు ప్రయోగించి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య పార్టీ నాయకులు మల్లేష్ వడ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపల్లి హైతబాద్ బ్రిడ్జి నక్షను సర్వే చేసి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన నక్కలపల్లి గ్రామస్తులు



**మొయినాబాద్,ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):**
మొయినాబాద్ మండలంలోని ఎమ్మార్వో గౌతమ్ కుమార్ ను నక్కలపల్లి గ్రామ ప్రజలు అందరు కలిసి వినతి పత్రం అందజేశారు.బ్రిడ్జి పనులు ప్రారంభం అయ్యాయి.బ్రిడ్జి పనుల సమయంలో పట్ట రైతుల భూమీ హద్దులు దాటి అటూ ఇటూ రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.గ్రామ సభ్యులు గ్రామ నాయకులు అందరూ కలసి ఒక ఏకతాటిపై వచ్చి చుట్టుపక్కలలో ఉన్న రైతులకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సోమవారం ఎమ్మార్వో గౌతమ్ కుమార్ ను కోరారు.బ్రిడ్జి నిర్మాణం స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరారు.


## సంగారెడ్డి బి ఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 32 కోట్ల రూపాయలు మంజూరు



**సంగారెడ్డి ఫిబ్రవరి11(ప్రజాక్షేత్రం):**
సంగారెడ్డి బి ఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 32 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారికి తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారు మరియు %ు+××జ% చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి గారు స్టేడియం కు సంబంధించిన ప్రతిపాదనలు అందచేయడం జరిగింది అందులో ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ,కబ్బడ్డి,షటిల్, చెస్,హ్యాండ్ బాల్,వాలీ బాల్, జిమ్,మరియు ఔట్ డోర్ లో సింథటిక్ 800 మీటర్స్ రన్నింగ్ ట్రాక్,ఫూట్ బాల్,హాకీ,ఖో ఖో,బాక్స్ క్రికెట్ అన్ని క్రీడలను అభివృద్ధి చేయుటకు గాను సుమారు 32 కోట్ల రూపాయల ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రామచందర్ నాయక్ కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతి లాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ యువతకు స్టడీ చైర్స్ వితరణ

**వనపర్తి డిసెంబర్ 11(ప్రజాక్షేత్రం):**



పెద్దమందడి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ యువతకు అదే గ్రామానికి చెందిన అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ ప్రసన్న కుమార్ రెడ్డి స్టడీ చైర్స్, ప్యాడ్స్ వితరణ చేశారు. గ్రామానికి చెందిన రైజింగ్ హాండ్స్ సొసైటీ టీం సభ్యుల అభ్యర్థన మేరకు కాలనీ యువతకు 12 స్టడీ చైర్స్ ప్యాడ్స్ అందజేసినట్లు కమిటీ సభ్యులు కురుమూర్తి తెలిపారు. ప్రసన్న కుమార్ రెడ్డి పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ ఎస్సై ఉద్యోగం సాధించాడు. ఎస్సై ఉద్యోగానికి శిక్షణ పొందుతూనే గ్రూప్ 2 సాధించి హైదరాబాద్ లో అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. పేదరికం అంటే ఏమిటో తెలిసిన వ్యక్తిగా పేదరికంతో మగ్గుతున్న యువతను ముందుకు తీసుకు వెళ్లే ప్రయత్నంలో భాగంగా రైజింగ్ హ్యాండ్స్ సొసైటీ నిర్వాహకులు సాయం కోరిందే తడవుగా స్టడీ చైర్స్ ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. చదువుకు పేదరికం అడ్డు కాదంటూ యువతను ప్రోత్సహిస్తూ బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే స్పందించి సాయం చేసిన ప్రసన్న కుమార్ రెడ్డికి గ్రామస్తులతో పాటు రైజింగ్ హ్యాండ్ సంస్థ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
వనపర్తి జిల్లాలో రోడ్ల అభివృద్ధికి సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం తన చాంబర్ లో అధికారులతో సమావేశమై హైబ్రిడ్ యన్యూటి మోడల్ ప్రోగ్రాం కింద జిల్లా కేంద్రం నుంచి హైవే రోడ్డు, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లు లేని గ్రామాలకు బి.టి రోడ్లు వేయించడం, ఉన్న రోడ్లను మరింత అభివృద్ధి పరచేందుకు హైబ్రిడ్ యాన్యూటి మోడల్ ప్రోగ్రాం రూపొందించడం జరిగిందన్నారు. 15 సంవత్సరాల పాటు నిర్వహణతో కూడిన రోడ్ల అభివృద్ధికి వనపర్తి జిల్లా నుంచి సైతం ప్రతిపాదనలు పంపాల్సి ఉన్నందున ప్రాముఖ్యానుసారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆర్ అండ్ బి కింద వనపర్తి కొత్తకోట రోడ్డు ను కొత్తకోట వరకు నాలుగు వరసల రోడ్డు, వనపర్తి నుంచి వయ బిజినేపల్లి మీదుగా జడ్చర్ల రోడ్డు ను నాలుగా వరసల రోడ్డు గా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి పెబ్బేరు రోడ్డు, రాజనగరం నుంచి పెద్దమందడి ఉన్న రోడ్డు ను రెండు వరసల రొడ్డుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మిగిలిన రోడ్లను సైతం అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి గ్రామ పంచాయతీ నుండి మండలానికి బి.టి రోడ్డు అనుసంధానం లేని పెబ్బేరు మండలం రాంపూర్ నుంచి రామమ్మ పేట, కనిమెట్ట నుంచి పాత జంగమాయపల్లి వరకు 7.30 కి.మీ రొడ్డును బి.టి. గా మార్చేందుకు ప్రతిపాదన లు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల నుండి మండల కేంద్రాలకు ఉన్న రోడ్లను మరింత మెరుగు పరచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, డీ.ఈ సీతారామ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల గీతాలు అనితర సాధ్యం

**- సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బాబు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
అమర గాయకులు ఘంటసాల గీతాలు అనితర సాధ్యమని సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బాబు అన్నారు. గాన గంధర్వుడు ఘంటసాల 51 వ వర్ధంతి సందర్భంగా మంగళ వారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డు లో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహానికి పాలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా హీరో ఉపేంద్ర బాబు మాట్లాడుతూ గాయకుడిగా, సినీ సంగీత దర్శకుడిగా సినీ రంగానికి సేవలందించిన ఘంటసాల క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 18 నెలలు జైలు జీవితం అనుభవించిన దేశ భక్తుడు ఘంటసాల అని కొనియాడారు. సినీ నిర్మాత, ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డా. కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి తన పాత ద్వారా గౌరవం తెచ్చిన మహా గాయకుడు ఘంటసాల అని కీర్తించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త భాస్కర భట్ల సత్య ప్రసాద్ శర్మ మాట్లాడుతూ అన్ని వర్గాల వారి హృదయాల్లో చెరగని ముద్ర గా నిలిచిన ఘంటసాల అన్నితరాలకు ఆదర్శ ప్రాయులన్నారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు అధ్యక్షత వహించిన సభలో వివిధ కళా సంస్థల ప్రతినిధులు బొమ్మిడి సత్యనారాయణ, మధుపాడ రమణి, ఇందిరా సాహిణి, పోలీస్ నరసింగ్, కెఎస్ ప్రకాష్, వై. నాగేంద్రమ్మ, ఏలూరు లక్ష్మి, ఉపకార్ ట్రస్ట్ ఇంచార్జ్ సుధీర్, వివి చారి, రామకృష్ణ తదితరులు హాజరైన ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘంటసాల సేవల్ని కొనియాడారు.

## వికారాబాద్ మెడిక్యూర్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి

**-మల్టీ స్పెషాలిటీ పేరుతో కొనసాగుతున్న వికారాబాద్ మెడిక్యూర్**

**-కనీస సౌకర్యాలు లేని హాస్పిటల్స్ పైన చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ కు వినతిపత్రం**

**-ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు**




**చేవెళ్ల, ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై మహేందర్, బి మల్లేష్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో కార్పొరేట్ పేరుతో రోజుకొక హాస్పిటల్ దర్శనమిస్తూ కనీస సౌకర్యాలు కూడా లేకుండా మల్టీ స్పెషాలిటీ పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నారు. అత్యవసరం పరిస్థితిలో హాస్పిటల్స్ ముందు వాహనాలు నిలపడానికి కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేకుండానే అనుమతులు పొందుతున్నారు ఒక ల్యాబ్ లో నిర్వహించిన పరీక్ష రిపోర్టులు మరొక హాస్పిటల్లో చెల్లవు మళ్లీ వాళ్ల వద్ద టెస్టులు చేయించుకోవాలి అడిగినంత ఫీజు ఇవ్వాలి మందులు కూడా అక్కడే కొనాలి హాస్పిటల్ పర్మిషన్ ఒక డాక్టర్ పేరు మీద ఉంటే మరో డాక్టర్ వచ్చి ట్రీట్మెంట్ చేస్తారు అవసరం ఉన్నా లేకపోయినా రకరకాల పరీక్షలు చేసి బిల్లులు వేసి ఫీజులు దండుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్ లో పైన చర్య తీసుకోవాలని అన్నారు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికూర్ హాస్పటల్ కు కనీసం పార్కింగ్ కూడా లేకపోయినా ఆరోగ్యశ్రీ సేవలు మంజూరు చేయడం విచారకరం అన్నారు. పరిగి సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ హైవే ఫుట్పాత్ పైన ఉంది కనీసం పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో పాటు ప్రాణాలు పోతున్న వైద్య అధికారులు పట్టించుకోకపోవడం లేదు అన్నారు. జిల్లాలో ఈ రకంగా ఫీజులు దండుకుంటున్న హాస్పిటల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి రాములు, యాదయ్య, నర్సింలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్




**వలిగొండ ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రెండు సీఎం రిలీఫ్ రావడం జరిగింది. యారా సత్యనారాయణ నర్సింహ 29,000 చెక్ ఇవ్వడం జరిగింది. మరియు యారా జ్యోతి సత్యనారాయణకు 18.000వేల చెక్కు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బండి నరసింహ, మాజీ ఎంపీటీసీ పల్లెర్ల రాజు, మరియు రఘు, శీను, వార్డ్ మెంబర్స్ పల్లెర్ల సుధాకర్, ఈతప నరసింహ, వెంకటేశం, తదితరులు రులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి



**నాంపల్లి,ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
నాంపల్లి మండల పరిధిలోని మహమదపురం గ్రామానికి చెందిన కటికం ఆంజనేయులు, అనూష, కుమారుడు విహాన్ మొదటి పుట్టినరోజు వేడుక మాల్లోని జయ ఫంక్షన్ హాల్ లో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఎవి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్ ,శ్రీరామ్ రెడ్డి,సోషల్ మీడియా భువనగిరి ఇన్చార్జి కుమార్,కటికం వెంకటయ్య, కటికం రవీందర్,దాసరి కిషన్, కటికం శ్రీను,ముక్కవల్ల కైలాబ్, బైరపాక కళ్యాణ్,వల్లపు రాంబాబు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లోని సోఫా రిపేర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం..!

- 15 నిమిషాల పాటు భారీగా ఎగిసిన మంటలు
- షాపు యజమాని నిర్లక్ష్యం వల్ల ప్రమాదం
- ప్రమాదానికి పక్కనే ప్రైవేటు స్కూల్
- అప్రమత్తమై పిల్లల్ని తరలించిన యజమాన్యం



**తాండూరు ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):** సోఫా రిపేర్లు చేసే దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘటన మంగళవారం తాండూరు పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి మల్ రెడ్డిపల్లి వెళ్లే మార్గంలో మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ అనే వ్యక్తి సోనియా రెగ్జిన్, సోఫా ఫర్నీచర్ రిపేరు దుకాణం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం వేళ షాపులో అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే మంటలు షాపు మొత్తం వ్యాపించాయి.దాదాపు 15 నిమిషాల పాటు మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. వార్డు మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ కూడా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక సేవలు అందించారు. ప్రమాదం జరిగిన దుకాణానికి పక్కనే ప్రైవేటు స్కూల్ కొనసాగుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే యజమాన్యం అప్రమత్తమై పిల్లలను స్కూలు నుంచి బయటకు తరలించారు. మరోవైపు అగ్ని ప్రమాదానికి యజమాని నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపించారు. ఈ అగ్ని ప్రమాదంతో యజమానికి సుమారు రూ. 2లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు తెలిసింది. స్థానికంగా ఈసంఘటన భయాందోళను కలిగింది.

# బిఆర్ఎస్ నాయకుల్లారా జాగ్రత్త

-ఎమ్మెల్యేపై అవాకులు చవాకులు పేలితే సహించం.
-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు.
-మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్.



**వనపర్తి,ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):** వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పై టిఆర్ఎస్ నాయకులు అవాక్కులు చవాకులు పేలితే ఖబర్దార్ అంటూ పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి,మాజీ జెడ్పిటిసి వెంకటస్వామిలు హెచ్చరించారు.మంగళవారం వెల్టూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2023 సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తుక్కుతుక్కుగా ఓడిపోయినా ఆ పార్టీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు.తమ అధినేత ఎమ్మెల్యే మెగా రెడ్డి నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అలాంటి వ్యక్తిపై టిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే,బిఆర్ఎస్ నాయకులకు మింగుడు పడడం లేదని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మండల ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని జోస్యం చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు సంపూర్ణ మద్దతు పలికి భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రూ.7 లక్షల కోట్ల అప్పు మిగిల్చి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో సాగు,తాగునీటిని తెచ్చిన ఘనత ఎమ్మెల్యే మేఘారెడ్డికి తగ్గుతుందని వారన్నారు.బిఆర్ఎస్ నాయకులు,ఎమ్మెల్యే పై విమర్శలు చేసే ముందు పునరాలోచన చేసుకోవాలని కోరారు.పదేళ్ల పరిపాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టే రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి కోట్లాది రూపాయలతో శంకుస్థాపన చేస్తే ప్రొసీడింగుల పేరిట విమర్శలు చేయడం బిఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటస్వామి,వెల్టూరు శ్రీనివాసరెడ్డి,మణిగిల్ల తిరుపతిరెడ్డి,సాక వెంకటయ్య, గట్టు యాదవ్,కొత్త కాపు వెంకటేశ్వర రెడ్డి,సుదర్శన్, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్,మహేష్ మాదిగ,సుదర్శన్ రెడ్డి,వెల్టూర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బెల్కటూర్ బ్రిడ్జ్ కు బీఎంఆర్ బ్రిడ్జ్ గా నామకరణం చేయాలి

-యూత్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ డిమాండ్.
- బ్రిడ్జి నిర్మాణం పనులను శరవేగంగా సాగుతున్నాయి.
- వాహనదారులకు తీరనున్న కష్టాలు.
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.



**తాండూర్ ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):** తాండూర్ మండల పరిధిలోని బెల్కటూరు గ్రామ శివారులో నిర్మిస్తున్న బ్రిడ్జ్ కు బీఎంఆర్ గా నామకరణం చేయాలని తాండూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం బ్రిడ్జ్ నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ... ఏండ్ల తరబడి ఇదే రోడ్డు మార్గం నుండి తిరుగుతూ, అనేకమంది రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు అయినారు. మంత్రి పదవులు సైతం చేపట్టారు. ఎన్నో ఏళ్ల నుండి బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టండి అని గత ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యేలకు ప్రజా ప్రతినిధులకు అడిగిన బ్రిడ్జి పనులు మొదలుపట్టలేకపోయారు. కానీ మా బాధలు అర్థం చేసుకొని గెలిచిన సంవత్సర కాలంలోపే బెల్కటూర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలుపెట్టి.. అనేకమంది వాన దారుల కష్టాలను తొలగించాలి అనే సంకల్పంతో శరవేగంగా నిర్మాణ పనులను కొనసాగిస్తూ, ఒకటి, రెండు నెలలో పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. ఇకపై కర్ణాటక నుండి వచ్చే అనేకమంది వాహనదారులకు మరియు ఓగిపూర్, కరణ్ కోట్, చంద్రవంచ,చిట్టి ఘనపూర్, బెల్కటూర్, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వర్షాకాలంలోపు బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని చకచక పనులు కొనసాగిస్తున్నారు. దీంతో రవాణా సౌకర్యం సాఫీగా జరుగుతుందని గ్రామాల ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. పదవిలోకి వచ్చిన అతికొద్ది కాలంలోనే ఇంత గొప్ప పనులు చేపట్టడం చాలా సంతోషమని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు సుధాకర్, సునీల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

-కూటమి నేతలకు రాష్ట్ర కార్యవర్గం ద్వారా వినతులు.
-వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గంట్ల



**విశాఖపట్నం,ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు తగు ప్రాధాన్యం కల్పించే విధంగా నిధులు కేటాయించాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఏపీ ఎన్జీవో హోం లో మంగళవారం నిర్వహించిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమము ముగింపు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు,ఇల్లు కేటాయించే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. కూటమి ప్రభుత్వం గతంలోనే ఇందుకు సంబంధించి హామీలు ఇవ్వడం జరిగిందని,తెలుగుదేశం పార్టీ తమ మేనిఫెస్టోలో కూడా జర్నలిస్టులకు సంబంధించిన అంశాలు పై పొందు పరిచిందన్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా వినతులు అందజేశామన్నారు. కాబట్టి జర్నలిస్టుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీను బాబు కోరారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ అధ్యక్షులు పి నారాయణ,కార్యదర్శి జి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ గత నెల 20 నుంచి నేటి వరకు సుమారు 600 మంది వర్కింగ్ జర్నలిస్టులు తమ యూనియన్ లో సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అనకాపల్లి, అల్లూరి జిల్లాల పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా పూర్తి చేయనున్నట్లు వీరు వివరించారు. రాష్ట్ర కార్యవర్గం ద్వారా లేబర్ ఆఫీస్, ఇతర విభాగాలకు యూనియన్ సభ్యులు జాబితా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వరం రవికుమార్,బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కె. మదన్, ఉపాధ్యక్షులు పి. నగేష్ బాబు, కార్య వర్గ సభ్యులు బొబ్బర ప్రసాద్,గోపినాథ్ తో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం.



**బంట్వారం ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం )** బంట్వారం మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో.. మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తో సహా పలువురు సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఎంఈఓ మచ్చేందర్ అక్కసికంగా తనిఖీ చేశారు . ఈ మేరకు విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు శ్రద్ధతో ఒక ప్రణాళిక బద్ధంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్పల్లి ఏఎంసి చేర్మన్ మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు యాదగిరి, ఇసాక్, నర్సింలు, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంఈఓ మచందర్, కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు శైలజ, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు వేంకటేశం, పార్టీ కార్యదర్శి హరిశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు.. పి వెంకటయ్య, సుద్దర్శన్, రాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి.

-క్రీడాలు శారీరక మానసిక ఎదుగుదలకు దోహదపడతాయి
-టీపీసీసీ కార్యదర్శి ధారసింగ్ వెల్లడి.
-తట్టేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.



**పెద్దేముల్ ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):** యువత క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని టిపిసిసి కార్యదర్శి ధారసింగ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామంలో..సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని స్థానిక నాయకులతో కలిసి, రిబ్బన్ కటింగ్ తో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసికంగా ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమిలో సహజం, ఒకరికొకరు స్నేహ పూర్వకంగా టోర్నమెంట్ను ముందుకు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, మాజీ ఎంపీటీసీ శంకర్, లక్ష్మణ్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్, బి కిష్టప్ప, విద్యాసాగర్, విష్ణు, ప్రేమ్ , సురేష్ , లొంక రాములు, రాంరెడ్డి, సంజు, దేవ్ సింగ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి గురుకుల ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి,ఫిబ్రవరి11(ప్రజాక్షేత్రం):** బీచుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేసి అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి గురుకుల పాఠశాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. పాఠశాల కిచెన్,డైనింగ్ హాల్, తరగతి గదులను పరిశీలించి, పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, ముఖ్యంగా మహిళా టీచర్లను ప్రిన్సిపల్ వేధిస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. గత కొద్ది రోజుల క్రితం బీచుపల్లి గురుకుల విద్యార్థులు కాలినడకన 16 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాకొద్దు అంటూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఉన్నతాధికారులు ప్రిన్సిపల్ పై ఎలాంటి చర్య తీసుకోకుండా కొనసాగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కీచక ప్రిన్సిపల్ టీచర్లను వేధింపులకు గురిచేయడమే గాక పాత ఫర్నిచరుతో పాటు పచ్చని చెట్లను సైతం అమ్ముకున్న ఘనుడని మండిపడ్డారు. ఈ కీచక ప్రిన్సిపల్ గతంలోనూ రెండు సార్లు సస్పెండ్ అయ్యాడని,అయినా కూడా తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో మౌలిక వసతులు కూడా సరిగా లేవని, విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించారు కానీ వాటికి నీటి సౌకర్యాన్ని కల్పించకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయన్నారు. పక్కనే ఉన్న కృష్ణానది నుండి లిక్కర్ కంపెనీకి నీళ్ళు ఇస్తున్న ప్రభుత్వం విద్యాలయానికి ఇవ్వకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఇంతవరకు గురుకుల పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. కూరగాయలు కడగకుండానే కట్ చేసి విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేస్తున్నారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ గారిని కలిసి తక్షణమే ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, నాయకులు వివి గౌడ్,వనం తిరుపతయ్య యాదవ్,బత్తుల జితేందర్,రాఘవేందర్ గౌడ్, దేవర శివ,నాగరాజు యాదవ్, వసంత చారి,బోయ ఈదన్న, తెలుగు నాగరాజు,గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో అంగన్వాడి కేంద్రంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహణ




**వలిగొండ,ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):** జిల్లా మహిళా శిశు వికలాంగుల శాఖ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రాజెక్టు వర్కట్పల్లి సెక్టర్ పొద్దుటూరు అంగన్వాడి కేంద్రంలో,జిల్లా మహిళా సాధికారిత కేంద్రం వారు మంగళవారం భేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళలకు అవగాహన కల్పిస్తూ తమ పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తూ,లింగ వివక్షత లేకుండా చూడాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందస్తు ఉండాలని తెలిపారు.అత్యవసరమైన సమయంలో ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్ 181, మహిళలకు 109, నెంబర్ కు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కె హర్ష, జనరల్ స్పెషలిస్టులు నికిత,అంగన్వాడి టీచర్ సునీత పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి,ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మాణమే లక్ష్యంగా ముందుకెళుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఖిల్లా ఘనపురం మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన సిసి రోడ్ల నిర్మాణాలకు,డ్రైనేజీల నిర్మాణాలకు,బిటి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేపట్టారు. మానాజి పేట గ్రామం నుంచి ఉప్పరపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి మంజూరైన రెండు కోట్ల రూపాయల పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.మానాజి పేట గ్రామం నుంచి శాపూర్ గ్రామానికి 1 కోటి యాభై లక్షలతో బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మానజిపేట గ్రామంలోని ఎస్సి కాలనీలో 20 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.మల్కాపురం గ్రామంలో నుంచి రూ.7.50 లక్షలు వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. షాపూర్ గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీల నిర్మాణానికి సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పర్వతాపురం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామిడి మాడ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలకు సిసి రోడ్లకు భూమి పూజ



చేశారు.సల్కేలాపురం గ్రామం నుంచి నాగర్ కర్నూల్ శివారు గౌరారం వెళ్లే బీటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 25 లక్షలతో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. రెండు కోట్లతో సల్కేలాపురం నుంచి చేగుట్ట బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సల్కేలాపురం గ్రామంలో పదిహేను లక్షలతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణ లకు శంకుస్థాపనలు చేశారు.అప్పారెడ్డి పల్లి గ్రామంలో పిడబ్ల్యు డి రోడ్డు నుంచి అప్పారెడ్డిపల్లి గ్రామం వరకు బీటి రోడ్డు నిర్మాణానికి 85 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు.అప్పారెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి 15 లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు.మల్కుమియన్ పల్లి గ్రామంలో 5 లక్షలతో నిర్మించే మహిళా సంఘ భవన నిర్మాణానికి 10 లక్షలతో చేపట్టే డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అల్లమాయపల్లి గ్రామంలో 10 లక్షలతో చేపట్టే డ్రైనేజీల నిర్మాణానికి, అల్లమాయపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 65 లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు.తిరుమలాయపల్లి గ్రామంలో డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణానికి 10 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టిన పనులకు శంకుస్థాపనలు చేశారు.వెంకటంపల్లి నుంచి మొగుళ్ళకుంట తండా వరకు 1 కోటి 10లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల %దీ=వా% పాలనలో గ్రామీణ రహదారులు, ఎస్సీ కాలనీల అభివృద్ధిని ఏ కోశానా పట్టించుకోలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలోని ఎస్సీ కాలనీలా అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మానాజీపేట మాజీ సర్పంచ్ సతీష్, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, రవి నాయక్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న గురుకులం విద్యార్థులు





నారాయణపురం,ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర 92వ వార్షికోత్సవ జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురుకుల విద్యార్థులు జాతరలో పాల్గొని దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కాంపై పార్లమెంట్ లో ప్రస్తావించిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):

లోకసభలో జీరో అవర్లో ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశాన్ని పార్లమెంట్ లో అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సీఎం రమేష్ ప్రస్తావించారు.ఆంధ్రప్రదేశ్లో 2019 వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం దుకాణాలు ప్రైవేట్ నుండి ప్రభుత్వ మద్యం దుకాణాలు గా మార్చి వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని తెలిపారు.మద్యం దుకాణాల్లో వైయస్ఆర్సీపీ హయాంలో కాంట్రాక్ట్ పద్ధతుల్లో ఉద్యోగస్తులను నియమించి ఐదేళ్ల కాలంలో దాదాపు ఒక లక్ష కోట్లు అమ్మకాలు జరిగితే మొత్తం నగదు రూపంలో తీసుకున్నారని ఒక్క రూపాయి కూడా డిజిటల్ గా తీసుకోలేదు అన్నారు.ఢిల్లీ లో జరిగిన లిక్కర్ స్కామ్ కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో 10 రెట్ల పెద్ద స్కామ్ అని



దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణలులో మద్యం అమ్మకాలు కేవలం నగదు రూపంలోనే మాత్రమే జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇన్ని కోట్ల రూపాయలు అమ్మకాలు లో ఒక్కటి కూడా డిజిటల్ గా లావాదేవీ జరిగిన దాఖలాలు లేవు అని కొన్ని వేల కోట్లు రూపాయలు దారి మళ్లించారని గత ప్రభుత్వం లో జరిగిన లిక్కర్ స్కాంపై విచారణ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పట్టపగలు మిట్ట మధ్యాహ్నం తెర్పోల్ లో అక్రమ మట్టి రవాణా.

-రెవెన్యూ అధికారులు అండదండలతో అక్రమ మట్టి తరలింపు.

- సమాచారం ఇచ్చిన వాహనాలను పట్టుకోని రెవెన్యూ అధికారులు.

కొండాపూర్,ఫిబ్రవరి 11 (ప్రజాక్షేత్రం):

మండల పరిధిలోని తెర్పోల్ గ్రామ సర్వేనెంబర్ 104 ప్రభుత్వ భూమి లో నుండి రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండా మంగళవారం మిట్ట మధ్యాహ్నం రెవెన్యూ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వం భూమిలో నుండి గ్రామం వైపు మట్టి తరలిస్తుంటే రెవెన్యూ అధికారులు మాకేం సంబంధం లేదన్నట్టుగా నిర్లక్ష్యంగా ఉన్నారు.వివరాల్లోకెళ్తే తాసిల్దార్ అక్రమంగా మట్టి రవాణా చేసినట్లు సమాచారం ఇస్తే వారిపై తగు చర్యలు తప్పకుండా తీసుకుంటాం అన్నారు.అయితే సమాచారం ఇచ్చిన సంఘటన స్థలంలో నుంచి లొకేషన్ పంపిన దాదాపు 10 నుండి 15 ట్రాక్టర్లు ఒక జెసిబి తో దాదాపు 50 నుండి 80 ట్రిప్పుల మట్టి పట్టపగలు అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం సంబంధిత తాసిల్దార్ తోపాటు ఆర్ ఐ లకు సమాచారం ఇచ్చిన దొంగలకే దండలు వేసినట్టుగా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న వారికి ముందస్తు సమాచారం ఇచ్చి వాహనాలన్నీ క్షేమంగా గ్రామంలోకి తీసుకెళ్లిన తర్వాత వీఆర్ఏ ను తూతూ మంత్రంగా పంపించి అంతా వెతికిన మాకు ఎవరు దొరకలేదు అన్నట్లుగా సమాచారం ఇచ్చారు.

**అధికారులు అనుకుంటే వాహనాల నెంబర్లతో పట్టుకోవచ్చు**

మండల కేంద్రానికి మూడు కిలోమీటర్లు దూరంలో అక్రమాలు జరుగుతున్న వారిని పట్టుకోకుండా మేము వెళ్లేసరికి లేరు,పారిపోయారని చేతులెత్తేస్తున్నారు.రెవెన్యూ



అధికారులు అనుకుంటే వాహనాలు నెంబర్ల ద్వారా పోలీస్ సహాయంతో ఎంక్వయిరీ చేసి అన్ని వాహనాలను తీసుకొచ్చి సిజ్ లేదా జరిమానా వేసే అవకాశం రెవెన్యూ అధికారులకు ఉంటుంది.

**తాసిల్దార్ వివరణ కొరకు ఫోన్ చేస్తే ఫోన్ కట్ చేసి మెసేజ్ చేయాలనీ రిప్లై ఇచ్చారు.**

అక్టోబర్ 3వ తేదీన హిటాచి, టిప్పర్ల సహాయంతో మట్టి తరలిస్తుంటే గ్రామస్తులు అడ్డుకొని మా గ్రామం నుండి ఎవరు కూడా మట్టి రవాణా చేయరాదని 100 డయల్ కు కాల్ చేసి పోలీస్ సహాయంతో వాహనాలను పట్టుకొని అనుమతులు లేకుండా అక్రమంగా చేసినందుకు 20వేల రూపాయలు జరిమానా తహసిల్దార్ వేశారు. ఇదిలా ఉంటే అక్రమంగా మట్టి రవాణా చేయకూడదన్న కొంతమంది తెర్పోల్ గ్రామస్తులే నేడు అక్రమాలకు పాల్పడుతున్నారు. సంబంధిత రెవిన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సిన పరిస్థితి.

# ఒకవైపు గిరిజనుల హక్కులు కాపాడుకునేందుకు పోరాటాలు

- మరోవైపు యధావిధిగా అక్రమ నిర్మాణాలు

-ఎమ్మెల్యే ఆదేశాలు భేఖాతర్...?

హుకుంపేట,ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):

నేడు రాష్ట్రం మొత్తం ఆదివాసీలకు సంబంధించి గిరిజనుల హక్కులు చట్టాలు కాపాడుకునేందుకు గిరిజనులందరూ మమేకమై 48 గంటలు నిర్విర్యం పోరాటానికి దిగితే మరోవైపు హుకుంపేట ప్రధాన కేంద్రంలో ఆదివాసీల చట్టాలు మాకు భేఖాతర్ అంటూ నిర్మాణాలు చేపడుతున్నారు.పై ఫోటోలో ఉన్న షాపులన్నీ ఒకే వ్యక్తికి చెందినవి ఆయన కట్టడం వాటిని విక్రయించడం యధావిధిగా మారిపోయింది. దీనిపై ఎమ్మెల్యే కూడా ఆగ్రహం వ్యక్తం చేసి దీనిని తక్షణమే నిలిపివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే మాటలు కూడా పట్టించుకోని అధికారులు అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. గిరిజనులు ఎన్నుకున్న గిరిజన నాయకుడు చెప్పిన మాటలు కూడా అధికారులు వినటం లేదంటే దీని వెనక కారణం ఏమిటి అనేది నేడు ప్రశ్నార్థకంగా మారింది. చట్టపరంగా శాశ్వత భవనాల కట్టకూడదని గిరిజనేతరులకు తెలుసు కానీ మేము పూర్వకాలపు నుండి ఇక్కడ ఉన్నాము మేము జీవనం సాగించేందుకు ఒక షాపుఉంటే తప్పేంటని ప్రశ్నిస్తుంటారు. దానికి ఏనాడు గిరిజన సంఘాలు గాని గిరిజనులు గాని వ్యతిరేకించలేదు కానీ నేడు ఒకవైపు బహుళ అంతస్తులు భవనాలు కడుతున్నారు మరోవైపు నాలుగైదు షాపులు కట్టి వాటిని అద్దెలకి ఇస్తున్నారు అమ్ముకుంటున్నారు వాడుక భాషలో చెప్పాలంటే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. వీళ్ళకి అధికారులు కొమ్ముకాస్తున్నారు




అయ్యా జిల్లా అధికారులు ఇప్పటికైనా మీరైనా స్పందించండి హుకుంపేట ప్రధాన కేంద్రంలో గిరిజన సంఘాల పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నప్పుడు మీరు స్పందించి హుటాహుటిని చేరుకొని చర్యలు తీసుకొని అక్రమ భవనాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేస్తే సంబంధిత అధికారులు మీరు ఉన్నప్పుడు తలలు ఊపుతారు తప్ప తరువాత చర్యలు తీసుకోరు దానికి నిదర్శనం పై ఫోటోలో ఉన్న భవనం చూడండి ఈ భవనం పై చర్యలు తీసుకోమని సాక్షాత్తు గిరిజన సంక్షేమ అధికారి అయినటువంటి పిఓ అభిషేక్ నేరుగా వచ్చి చర్యలు తీసుకోమని చెబితే సరేనని పత్రికల్లో ప్రకటనలు ఇచ్చిన అధికారులు నేడు వాళ్ళ దగ్గర ఆ పత్రాలు ఈ పత్రాలు ఉన్నాయని చెబుతున్నారు జిల్లా అధికారులు పరిశీలించినప్పుడు లేని పత్రాలు నేడు ఎలా వచ్చాయి అనేది సంబంధిత అధికారులను జిల్లా అధికారులే ప్రశ్నించాలని పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆనాడు జరిగిన తీరు వీడియోలు తో సహా రాబోయే స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు సమర్పించి పత్రికలు మీడియాల ముందు బహిర్గతం చేస్తామని పలువురు తెలిపారు.

## శంకర్ పల్లి మండలం అంతప్ప గూడ గ్రామంలో వైభవంగా జరిగిన మల్లికార్జున బ్రమరాంబ కళ్యాణం

శంకర్ పల్లి ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండలంలోని గ్రామంలో మంగళవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణం లో గ్రామస్తులు అధిక మొత్తంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. పూజారులు శంకరాచారి, కేదార్ చార్యులు మంత్ర ఉత్సవాలతో కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నరసింహా గౌడ్, మల్లగోని బీరయ్య, కొండా దశరథ్, అచ్చుతాచారి, మర్రి రామ్ రెడ్డి, రమేష్, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, జయరాం



రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేలేంద్ర చారి, కండక్టర్ ఇందూరు రాజు, కరాటే రవీందర్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమ వితరణ చేశారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):

అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి శాసన సభాపతి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని అతి నిరుపేదలైన ప్రజలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందిస్తూ, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. రెండో



విడతలో బండలు కలిగి ఉన్న ఇండ్లను గుర్తించి వారికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఇండ్ల కోసం ఎంపిక చేసే లబ్ధిదారుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారిని ఎంపిక చేసి లబ్ధి చేకూరే విధంగా అధికారులు, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సభాపతి సూచించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న చేవెళ్ల మండల టౌన్ ప్లాన్ అధికారులు

- అక్రమాలను తొలగించే అధికారులే అమ్ముడుపోతున్నారా?
- చేవెళ్ల మండల పరిధిలో వందకు పైగా అక్రమ లేఅవుట్లు, పట్టించుకోని అధికారులు.
- అవినీతి ఆరోపణలతో నిస్సిగ్గుగా నిస్సహాయ నిద్రావస్థలో జోగుతున్నారు.
- చీకటి దందాకు వెలుగులు నింపుతున్న చేవెళ్ల విద్యుత్ అధికారులు.
- ప్రభుత్వఆదాయానికి అధికారులే అడ్డంకిగా మారారు అని ఆరోపణలు.
- కొంతమంది అవినీతి అధికారుల విధి నిర్వహణతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందంటున్న పలువురు అధికార నేతలు.




**చేవెళ్ల, ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):** అక్రమ నిర్మా ణాల విషయం లోనూ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఆక్రమ నిర్మాణాలను తనిఖీ చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాల్సిన న్యాక్ ఇంజనీర్లు నామమాత్రంగా విధులు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు అలవాటుపడ్డ కొందరు రియల్ ఎస్టేట్ రాజకీయ నాయకులు గ్రామాల అభివృద్ధి పేరుతో అడ్డగోలుగా ఇల్లీగల్ లేఔట్ లు వేసి, అమాయక ప్రజలకు ప్లాట్లు అంటగడుతూ జేబులు నింపుకుంటున్నారు. అనుమతులు లేని లేఔట్లకు లేనిది ఉన్నట్టుగా చూపి ప్లాట్ల వినియోగదారులను బోల్తా కొట్టిస్తున్నారు. ఈ మోసపూరిత మహా యజ్ఞానికి పలువురు స్థానిక రాజకీయ ప్రజా ప్రతినిధులు ముందుండి నడిపిస్తున్నారు. అప్పుడు చేసిన అక్రమాలకు ఆనవాయితీగా అలవాటుగా ఇప్పుడు చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలపరిధిలో పుట్టగొడుగుల్లా వెలిసిన అక్రమ లేఅవుట్లు కోకోల్లలు. అధికారులంతా ఎన్నికల హడావుడిలో ఉన్నారు. ఇదే అదనుగా మండలంలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. నిబంధనలకు విరుద్ధమని గతంలో అధికారులు నిలిపివేసిన నిర్మాణాలు తిరిగి ప్రారంభమైపోతున్నాయి. చేవెళ్ల మండలం మల్లారెడ్డి గూడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 582,583 లో సుమారు 13 ఎకరాలలో ఇమామ్ కన్స్ట్రక్షన్ పేరుతో 2019 లో అక్రమ లేఔట్ నిర్మాణం జరిగింది . ఈ లేఔట్ లో కొన్న ప్లాట్ విస్తీర్ణం సుమారు (10 గుంటలు ) లలో వినియోగదారుడు బిల్డింగ్ అనుమతులు లేకుండా, అక్రమంగా ఇప్పుడు ఫామ్ హౌస్ నిర్మాణాన్ని పూర్తిచేసే పనిలో పడ్డారు. గతంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఈ అక్రమ భవన నిర్మాణాన్ని ఆపాలని నోటీసులు ఇచ్చి, నిర్మాణం పనులు అడ్డుకోవడంతో పనులు నిలిపివేశారు. తాజాగా మళ్లీ పనులు ప్రారంభించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ అక్రమ నిర్మాణ పనులకు కావలసిన విద్యుత్ ను, చేవెళ్ల సబ్ స్టేషన్ అధికారులు, మల్లారెడ్డి గూడ గ్రామ గేటునుండి గ్రామంలోకి వెళ్లే వీధిలైట్ల స్తంభాల నుండి, నేరుగా ఈ వెంచర్ కు కనెక్షన్ ఇవ్వటంతో , ఇంటి నిర్మాణ సమయంలో సీకు కట్టింగ్, ఫిల్లర్ కట్టింగ్ వంటి పెద్ద మిషన్లను వాడటంతో గ్రామంలో లైట్లు వెలగక గ్రామానికి కరెంటు కష్టాలు మొదలయ్యాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మిషన్లు పనిచేస్తున్న సమయంలో కరెంటు లోడ్ సరిపోక మా ఇళ్ళలో లైట్లు రావడం లేదని, మల్లారెడ్డి గూడ గ్రామంలో నాలుగు వెంచర్లకు ఇదే లైను నుండి కరెంటు ఇవ్వటంతో పెద్ద సమస్యగా మారిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని విద్యుత్ చేవెళ్ల సబ్ స్టేషన్ ఎఈ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన కనీసం స్పందించని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డి గ్రామ పరిధిలోని పలు వెంచర్లకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని, అందులో నిర్మించే భవన నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు, కనీసం గ్రామపంచాయతీ ఎన్ఓసి కూడా లేదని తెలిపారు. ఈ అక్రమ భవన నిర్మాణాలపై మండల టౌన్ ప్లానింగ్ అధికారులకు (ఎంపీఓ)కు ఫిర్యాదు చేసిన తూతు మంత్ర చర్యలలో భాగంగా, గ్రామ కార్యదర్శికి ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారని, స్థానికులు ఫిర్యాదు చేసినా చూస్తామన్నారే తప్ప ఇప్పటివరకూ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

**మల్లారెడ్డి గూడ గ్రామ సెక్రెటరీ కనుసైగలలోని అక్రమ నిర్మాణం**

గ్రామ పంచాయతీకి కనుచూపు మేరలో 2 నెలలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కళ్ళముందు భవన నిర్మాణం పనులు జరుగుతుంటే రోజు నిర్మాణం ముందు నుంచే వెళ్తున్న సెక్రెటరీ అటువైపు కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపించారు. అక్రమాలపై పత్రికల్లో కథనాలు వెలువడిన జిల్లా, మండల టౌన్ ప్లానింగ్ అధికారుల నుండి స్పందన లేకపోవడం అధికారుల విధి నిర్వహణపై అవినీతి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక మండల టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించడం లేదన్న స్థానికుల ఆరోపణలపై డి ఎల్ పి వో కు ఫోన్లో ఫిర్యాదు చేయటంతో, వారి ఆదేశాలతో కదిలిన ఎంపీవో తూతు మంత్రంగా గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయలని ఆదేశించారు. నిర్మాణాన్ని నిలిపివేయాలని కార్యదర్శి చెప్పినప్పటికీ, భవన యజమాని ఖాతరు చేయకుండా, సాక్షాత్తు కార్యదర్శి కళ్ళముందే యతేచ్చగా అక్రమ నిర్మాణ పనులు చేపట్టడం వెనుక స్థానిక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా జిల్లా, మండల అధికారులు అధికారులంతా ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నారు. సాధారణ విధులపై దృష్టిసారించే అవకాశం లేకుండాపోయింది. ఇదే అదనుగా భావించిన భవన నిర్మాణదారులు, గతంలో నిలిపివేసిన అక్రమ భవనం నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేలోపు భవన నిర్మాణాన్ని పూర్తిచేసే లక్ష్యంతో శరవేగంగా పనులు చేపడుతున్నారు. దీనిపై స్థానికులు జిల్లా పంచాయతీ అధికారికి, మండల టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. ఈ లేఅవుట్ చేసింది స్థానిక ప్రజా ప్రతినిధి కావటంతోనే అధికారులు వారికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై డి ఎల్ పి వో ను వివరణ కోరగా ఎన్నికల బిజీలో ఉన్నామని, ఇప్పుడు ఏం చేయాలని సమాధానం ఇచ్చారు. అక్రమాలకు ఊతమిస్తున్న అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో ఇంత అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మండల టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించడం లేదని, దీనిపై నేరుగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

**మా గ్రామం గోడు ఎవరికి చెప్పుకోవాలి**
**-మహేందర్ మల్లారెడ్డి గూడ గ్రామం**




మా గ్రామంలో అక్రమంగా నిర్మానిస్తున్న ఫామ్ హౌస్ ను ఎవరు ఆపగలరు. ఆపాల్సిన అధికారులే కనుమరుగైపోయారు. ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఫిర్యాదు చేద్దామని ఎంపీఓ ఆఫీస్ కు వచ్చిన అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎంపీ ఓ గారికి ఫోన్ ద్వారా తెలుపగా మా గ్రామంలో అక్రమ నిర్మాణాలను ఇంకెప్పుడూ ఆపుతారు మా ఇండ్లలో ఇబ్బందికరమైన సమస్యలు వస్తున్నాయి. మా ఇండ్లలో అసలు కరెంటు ఉండడం లేదు అక్కడ పని జరుగుతున్నప్పుడు. అధికారులు ఎలక్షన్ బిజీలో ఉన్నారని చెబుతున్నారు ఇది నిజమైన అని మహేందర్ ప్రశ్నిస్తున్నారు? అధికారులు ఏదైనా మామూలు తీసుకున్నారా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు? అధికారుల కనుసైగలోనే జరుగుతుందని మల్లారెడ్డి గూడెం గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అధికారులు ఫామ్ హౌస్ పై చర్య తీసుకోకపోతే కలెక్టర్ ని ఆశ్రయిస్తాము**
**-వెంకట్ రెడ్డి మల్లారెడ్డి గ్రామం.**




అసలు మా గ్రామంలో పక్కన మన నిర్మాణం చేస్తున్నటువంటి ఫామ్ హౌస్ కి ఎటువంటి అనుమతులు ఉన్నాయి మాకు చూపించండి. మా ఊరికి సెక్రెటరీ వారికి నోటీసులు జారీ చేశారని తెలిపారు కానీ అక్కడ ఎక్కడా నోటీసు లేదు గ్రామపంచాయతీలో కూడా ఒక కాపీ ఉండాలి కదా మరి అది ఎక్కడ పోయింది అని సెక్రెటరీ నిలదీశారు. మల్లారెడ్డి గూడెం గ్రామం సెక్రెటరీ వచ్చి కూడా పనులను ఆపేయమని చెబితే యధావిధిగా పనులు చేసుకుంటున్నారు. ప్రభుత్వం అంటే వీరికి భయం లేదా? ప్రభుత్వ అధికారుల కనుసైగలోనే నీ అక్రమాలు జరుగుతున్నాయా. మీరు అక్రమాలు చేసుకుంటే చేసుకోండి కానీ మా ప్రాణాలని బలికలపోద్దని తెలిపారు.

# ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం!

**కొత్తగూడెం రూరల్ ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):** లక్ష్మీదేవివల్లి మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ నుంచి స్పష్టమైన అనుమతులు లేకుండా కొందరు ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇటుక బట్టీల యజమానులు ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వారి చేత వెట్టిచాకిరి చేయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. బట్టీలలో కార్మికుల పిల్లలు కూడా పనిచేయడం విచారకరం.

బాల కార్మికుల నిర్మూలన చట్టం ఉన్నప్పటికీ ఇటుకల తయారీ కేంద్రాల వద్ద కొందరి కార్మికుల పిల్లలు పనిచేస్తూ ఆడుకుంటూ కనిపిస్తున్నారు. దుమ్ము, దూళి మధ్య బాల బాలికలు ఉండడం వల్ల వారు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. పని ప్రదేశంలో చిన్నపిల్లలు ఉండటంవల్ల వారికి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో బాల కార్మిక నిర్మూలన ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అనేక మంది బాల కార్మికులను గుర్తించి వయసుల వారీగా వారందరినీ అంగన్వాడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఒక దిక్కు బాల కార్మిక నిర్మూలన స్పెషల్ డ్రైవ్ నడుస్తున్న మరో దిక్కు ఇటుక బట్టీలలో బాల్యం మగ్గడం బాధాకరం. సంబంధిత అధికారులు దృష్టి సారించి ఇటుక బట్టిలలో బాల కార్మికులు పని చేయకుండా చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**కార్మికుల పిల్లలకు భరోసా ఏది...?**

ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులకు వారి పిల్లలకు భరోసా లేకుండా పోయింది. మహారాష్ట్ర ఒరిస్సా ఛత్తీస్గడ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ కూలికి కార్మికులను తీసుకువచ్చి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఇటుక బట్టీలలో పనులు చేయిస్తున్న పరిస్థితి నెలకొంది. కార్మికుల పిల్లల సంక్షేమాన్ని ఎవరు చూస్తారని వాదన వినబడుతుంది. కొందరు బట్టీల యజమానులు లేత మొగ్గలతో ఉన్న కార్మికుల పిల్లలను తీసుకువచ్చి ఇటుక బట్టిలలో వారిని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



**కార్మికులకు కనీస వేతనాలు కరువు...**

లేబర్ యాక్ట్ ప్రకారం ప్రతి కార్మికుడికి రోజు కూలి రూ. 500 నుంచి 700 రూపాయలకు పైగా ఇవ్వాల్సి ఉంటుందని కొందరు కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అయితే ఇటుక బట్టిలలో పనిచేసే కార్మికులకు మాత్రం రూ.200 నుంచి రూ.300 లోపే కూలి ఇస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం పొద్దుపోయే వరకు కార్మికులతో పనిచేస్తూ వారి శ్రమను బట్టి వ్యాపారులు దోచుకుంటున్నారనే ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**తనిఖీలు చేస్తాం: డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరి కుమారి...**

ఇటుక బట్టీల పరిశ్రమలో యజమానులు బాల కార్మికులతో పనులు చేయిస్తున్నట్లుగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం. బట్టీలలో బాల కార్మికులను గుర్తించి వారిని అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి సేవలందిస్తాం. గతంలో కూడా ఇటుక బట్టీల యజమానులు బాల కార్మికులతో పనిచేయిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇదిలా ఉండగా బాల కార్మికులతో పనిచేయిస్తున్నట్లుగా సమాచారం అందుకున్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి స్వర్ణలత లెనినా కూడా స్పందించారు. తనిఖీలు చేసి బాలలను గుర్తించి వారి కోసం ప్రత్యేకంగా అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయించి ప్రత్యేక సేవలందించడంతో పాటు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.

# విద్యా సంవత్సరం ముగియకముందే మొదలైన అడ్మిషన్ల దందా..!




**చేవెళ్ల ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలో 2024-2025 విద్య సంవత్సరం పూర్తి కాకముందే చేవెళ్ల పట్టణకేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటి నుంచే ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్నాయి. అడ్మిషన్ల కోసం సత్య సాయి గ్రామర్ హై స్కూల్, శ్రీ చైత్యన స్కూల్, వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్, సిల్వర్ డే ద స్కూల్ నాలుగు నెలలు ముందు నుంచే పాఠశాలల యాజమాన్యం, పాఠశాల సిబ్బందితో గ్రామాల్లో క్యాన్వసింగ్ చేస్తూ ఇంటింటికీ తిరిగి పాంప్లెట్స్ పంచుతున్నారు. తల్లిదండ్రులకు ఇప్పుడు అడ్మిషన్లు తీసుకుంటే ఆఫర్స్ ఉన్నాయంటూ చెబుతున్నారు. పైగా బస్సు ప్రయాణం ఉచితం, అడ్మిషన్ ఫీజు కూడా ఉండదంటూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ పాఠశాలలో దాదాపు 500 నుంచి 600 మంది విద్యార్థులున్నా కనీస మౌలిక వసతులు సరిపడా లేకున్నా ఉన్నాయంటూ తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారు. సీబీఎస్సీ సిలబస్ అంటూ ముందస్తు అడ్మిషన్లు తీసుకొంటున్నారని, అక్కడికెళ్లి చూస్తే ఏమీ ఉండడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్స్ తీసుకుంటున్నా పాఠశాలలను అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలను అధికారులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుకుంటున్నారు.

**చర్యలు తీసుకోవాలి..**

చేవెళ్లలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్నేషనల్ స్కూల్స్ సీబీఎస్ఈ సిలబస్ అని పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ఇప్పటినుంచే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. చేవెళ్లలో ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్ అని చెప్పుకునే పలు పాఠశాలలకు ప్రభుత్వం నుంచి ఇంకా అనుమతులు రాలేదు. 2025-26 విద్య సంవత్సరానికి ఇప్పటి నుంచే అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు బేగరి అరుణ్ డిమాండ్ చేశారు.

**చర్యలు తీసుకుంటాం..**

2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటి నుంచే అడ్మిషన్లు తీసుకోకూడదు. నేను ఈ విషయంపై వివరాలు తీసుకుంటా. అడ్మిషన్లు తీసుకున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని ఎంఈవో పురాన్ దాస్ అన్నారు.

# మాదిగ అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నాం.**
**-భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి.**
**-జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో పత్రిక సమావేశం.**
**-జిల్లా నాయకులతో కలిసి సంబురాలు నిర్వహించిన మాజీ కార్పోరేషన్ చైర్మెన్ పిడమర్తి రవి**



**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘంగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను, మాదిగ ఉద్యమకారులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదిగ నాయకులు గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మాదిగ అమరవీరుల కుటుంబాలకు భారీగా ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇద్దరమ్మాయిలు 250 గజాల ఇంటి స్థలం ఇతర సంక్షేమ పథకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ అమరవీరుల గురించి ఉద్యమకారుల గురించి వారి సంక్షేమం గురించి కృష్ణ మాదిగ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడిగే దమ్ము లేదని అన్నారు. మూడు దశాబ్దాలకు పైన జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు పలికిందని మాదిగలు అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన వెంట ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్ర ఆత్మకమైన ఎస్సీ వర్గీకరణ అమలు రాష్ట్రంలో మాదిగలకు వారి వాటా దక్కే విధంగా ఉన్నదని అన్నారు 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నామని భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద గండు శ్రీధర్ జన్మదిన వేడుకలు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రవి, గుంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్, శ్రీనివాస్ యాదవ్, పెద్ద గండు శ్రీధర్, భాస్కర్, రమేష్, సురేష్, భీమ్ రావు యాదవ్, మన్నే మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల ప్రిపరేషన్.. గ్రౌండ్ వర్క్ చేస్తున్న అధికారులు

**మేడ్చల్ ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేసుకున్నారు. ఎంతమంది ఓటర్లు ఉన్నారు, ఎన్ని వార్డులు, మహిళ పురుష ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై ఇప్పటికే నివేదికలు రూ పొందించుకున్నారు. 2024, సెప్టెంబర్‌లో ఇందుకు సంబంధించిన రిపోర్టును రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ కు అందజేశారు.

**34 గ్రామపంచాయతీలలో 320 వార్డులు**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఒక పంచాయతీ డివిజన్ ఉంది. ఇందులో 3 రూరల్ మండలా లు ఉండగా వాటిలో 34 గ్రామ పంచాయతీల కు ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటిలో మొత్తంగా 320 వార్డులున్నాయి. మేడ్చల్ మండ లంలో 14 గ్రామ పంచాయతీలకు గానూ 126 వార్డులు, మూడు చింతలపల్లి మండలం పరిధి లో 13 గ్రామ పంచాయతీలకు 122 వార్డులు, శామీర్ పేట్ మండలంలో 7 గ్రామ పంచాయతీల్లో 72 వార్డులున్నాయి. అన్ని వార్డుల్లో కలిపి సెప్టెంబర్, 2024 వరకు 66 వేల 46 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు.

**మండలాలవారీగా..**

మేడ్చల్ మండలంలో 126 వార్డుల్లో మొత్తం 22 వేల 675 ఓటర్లు ఉండగా వీటిలో 11వేల 320 పురుష ఓటర్లు, 11వేల 355 మహిళా ఓటర్లు ఉన్నారు. మూడు చింతలపల్లి మండల పరిధిలో 122 వార్డుల్లో 20వేల 911 మంది ఓటర్లు ఉండగా వీరిలో 10వేల 446 మంది పురుష ఓటర్లు, 10వేల 465 మంది మహిళా ఓటర్లున్నారు. శామీర్ పేట్ లో 72 వార్డుల్లో మొత్తంగా 22వేల 460 మంది ఓటర్లు ఉండగా వీరిలో 11,384 మంది పురుష ఓటర్లు 11వేల 73 మంది మహిళా ఓటర్లు, ఇతరులు ముగ్గురు ఉన్నారు. 3 మండలాలలో ఒక శామీర్ పేట్ మండలంలో తప్ప మిగిలిన రెండు మండలాల్లో మహిళా ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నోటిఫికేషన్ విడుదలై ఎన్నికలు జరిగే సమయానికి వివరాల్లో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది.



**ఎస్సీలే అధికం..**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారులు 2024, సెప్టెంబర్ లో ఓటర్ల లిస్టుతో పాటు 2011 లెక్కల ప్రకా రం 3 మండలాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ జనాభాను తెలుపుతూ రిపోర్టు అందజేశారు. జిల్లా పంచా యతీ డివిజన్లలోని మూడు మండలాల్లో ఎస్సీ జనాభానే ఎక్కువ. జిల్లా పరిధిలో ఉన్న మూడు చింతలపల్లి మండలంలో ఎస్టీ జనాభా 1444, ఎస్సీ జనాభా 4451 ఉండగా ఇతరులు 17వేల 370 జనాభా, శామీర్ పేట్ మండలంలో ఎస్సీ లు 472 మంది, ఎస్టీలు 3753, ఇతరులు 17 వేల 402 మంది ఉన్నారు. మేడ్చల్ మండలం లో ఎస్టీలు 2వేల 779 మంది ఉండగా ఎస్సీలు 4133 మంది, ఇతరులు 22వేల మంది ఉన్నా రని అధికారులు వివరించారు.

# చికెన్ ప్రియులకు తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిక




**ప్రజాక్షేత్రం వెబ్ డెస్క్:**
చికెన్ ప్రియులకు, కోళ్ల పెంపకందారులకు, చికెన్ వ్యాపారులకు తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ వార్నింగ్ జారీ చేసింది. కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లోని ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో భారీ సంఖ్యలో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్ ఫ్లూయెంజా (హెచ్5ఎన్1 %-% బర్డ్ ఫ్లూ) వైరస్ కారణమని నిర్ధారించారు. ఈ వ్యాధి కోళ్లలో వేగంగా వ్యాపిస్తూ తెలంగాణకు కూడా విస్తరించనుందన్న సమాచారం నేపథ్యంలో కొన్ని రోజులు కోళ్ల పెంపకం..మాంసం వినియోగం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని ముందస్తుగా జాగ్రత్తగా ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నట్లుగా తెలంగాణ పశుసంవర్ధక, మత్స్యశాఖ విభాగం తెలిపింది.
కోళ్లు, ఇతర జంతువులలో సంభవించే అనుమానస్పద, వైరస్ మరణాల వివరాల పట్ల కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది. కోళ్ల పెంపకందారులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమై బర్డ్ ఫ్లూ వ్యాప్తి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొంది. జిల్లాలోని కోళ్ల ఫారాల్లో కోళ్లు చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నీ దవాఖానలో సమాచారం ఇవ్వాలని యాజమానులకు సూచించారు. ఇప్పటికే బర్డ్ ఫ్లూ వ్యాధిపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జిల్లాలోని కోళ్ల ఫారాల యాజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
వెటర్నీ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సహకరించాలని, ప్రతి సమాచారం అందించాలని కోళ్ల ఫారాల యాజమానులకు కలెక్టర్లు సూచించారు. మరోవైపు బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి కోళ్లు, గుడ్లు, పౌల్ట్రీ ఫీడ్ (కోళ్ల దానా) దిగుమతులను పశుసంవర్ధక శాఖ నిషేధించినట్లు తెలుస్తోంది. అవి ఇతర రాష్ట్రాల నుంచి రావడం ద్వారా వైరస్ వ్యాపించే అవకాశం ఉంటుందని ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అయితే బర్డ్ ఫ్లూ వైరస్ అధిక ఉష్ణోగ్రతలో బతకలేదని.. కోడి మాసం, గుడ్లను బాగా ఉడకబెట్టి తింటే ఎలాంటి ప్రమాదం ఉండదని నిపుణులు చెబుతున్నారు. అధికారులు మాత్రం బర్డ్ ఫ్లూ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

**-పట్టభద్రుల నామినేషన్లలో 32 తిరస్కరణ**
**-ఉపాధ్యాయుల నామినేషన్లలో 1**




**(ప్రజాక్షేత్రం): దినపత్రిక కరీంనగర్ జిల్లా, ప్రతినిధి :**
కరీంనగర్: మెదక్, నిజామాబాద్ ,కరీంనగర్ ఆదిలాబాద్, పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 100 మంది నామినేషన్ వేయగా 32 మంది నామినేషన్లు వివిధ కారణాల చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. సరైన ఫార్మాట్ లో ఉన్న 68 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది. 16 మంది నామినేషన్లు ఆమోదించారు. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన కలెక్టరేట్లోని ఆడిటోరియంలో నామినేషన్ వేసిన వారి సమక్షంలో నిర్వహించారు.

**నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ**
**-ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి**

ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ల సమర్పించిన సందర్భంలో ఏవైనా లోపాలు ఉంటే గుర్తించి అభ్యర్థులకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు. కొంతమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. నియమ నిబంధనలను అనుసరించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని తెలిపారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం నామినేషన్ తీసుకునే తేదీల్లో హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం అభ్యర్థుల నుండి అభ్యంతరాలు కోరారు. తిరస్కరణపై అభ్యంతరం వ్యక్తం చేసిన వారి సందేహాలను నివృత్తి చేశారు. తిరస్కరణకు గల కారణాలను వివరంగా అభ్యర్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏవో నరేందర్, తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు

# వీర రాఘవ రెడ్డి అరెస్ట్



**% చేవెళ్ల ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్ పై దాడి గురించి రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ%ొ% ఈనెల ఏడో తేదీన రాఘవరెడ్డి 20 మంది అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లి దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేశామన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని, దాడి చేసిన వారు ఖమ్మం, నిజామాబాద్ కు చెందినవాళ్లుగా గుర్తించమని అన్నారు. రామరాజ్య స్థాపన కోసం తమకు ఆర్థికంగా సహాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో రంగరాజన్ పై దాడి చేశారన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నామన్నారు. అడ్డొచ్చిన ఆయన కుమారుడిపై కూడా దాడి చేశారన్నారు.

# రాముడి పేరుతో దాడులు చేస్తే సహించేది లేదు

**-ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**చేవెళ్ల, ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
రాముడి పేరుతో దాడులు చేస్తే సహించేది లేదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. మంగళవారం మొయి నాబాద్ మండలంలోని చిల్కూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ నాయకులు వీ. హనుమంత రావుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య అని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రామరాజ్యం పేరిట దేవుడి పేరుతో అరాచకాలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీసులు నిందితుల్లో ఇప్పటికే కొందరిని అరెస్ట్ చేశామని స్పష్టం చేశారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాముడి పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని, నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు. ఆలయ భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# చిలుకూరు బాలాజీ ఆలయ రంగరాజన్ పై దాడి దురదృష్టకరం



**-జడ్పీచైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి**
**-చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్**

**మొయినాబాద్ ఫిబ్రవరి 11(ప్రజాక్షేత్రం):**
మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను పరామర్శించిన జడ్పీచైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి తో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ ఇది అత్యంత దుర్మార్గమైన చర్య.. దాడి చేసిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదు కఠినంగా శిక్ష పడేలా చూస్తాం హిందు ధర్మ పరిరక్షణ కోసం పాటుపడే వ్యక్తి రంగరాజన్ అని అన్నారు. రాముని పేరుతో ఇలాంటి దాడులు చేయడాన్ని ఖండించారు. మరియు వీరితో పాటుగా పాల్గొన్న ఆయా గ్రామ మాజీ సర్పంచ్ భద్రప్ప, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు కేబుల్ రాజు, షాబాద్ మండల దామర్ల పల్లీ గ్రామ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, సీనియర్ నాయకులు శుభాష్, తదితర ఆలయ అర్చకులు, పండితులు నిర్వాహకులు పరిసర గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




ప్రజాక్షేత్రం

బుధవారం 12 ఫిబ్రవరి 2025

## ప్రేమ పెళ్లి.. ఆ ఒక్కటే వెలితిగా ఉంది.. అందుకే సినిమాలకు బ్రేక్ ఇచ్చా!



పద్మప్రియ ఒకప్పుడు మలయాళంలో టాప్ హీరోయిన్. తెలుగులో శీను వాసంతి లక్ష్మి అందరి బంధువయ, పటేల్ సర్ చిత్రాల్లోనూ నటించింది. ఈమె తన చిరకాల మిత్రుడు జాస్మిన్ షాను ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్లై రెండు దశాబ్దాలవుతున్నా వీరికి ఇంతవరకు సంతానం లేదు. ఆ ఒక్క ముచ్చట కూడా తీరిపోయుంటే తన జీవితం మరింత సంతోషమయమై ఉండేదంటోంది పద్మప్రియ. తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో ఎన్నో ముచ్చట్లను పంచుకుంది. పద్మప్రియ మాట్లాడుతూ.. ఎన్నో సినిమాలు చేయాలనుకున్నాను. కానీ అదే సమయంలో బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నటిగా నా ప్రయాణం అంత సులువుగా ఏమీ సాగలేదు. ఎన్నో ఛాలెంజింగ్ రోల్స్ చేసినప్పటికీ మంచి అవకాశాలు అంత త్వరగా వచ్చేవి కావు. అందుకే బ్రేక్ తీసుకున్నాను. అంతేకాదు.. ముప్పై దాటిందంటే హీరోయిన్లు కనుమరుగవుతూ ఉంటారు. అందుకే నా అంతట నేనే సైడ్ అయిపోయా! అయినా ఇలాంటి బ్రేక్స్ తీసుకోవడం యాక్టర్స్‌కు అవసరం అని నా అభిప్రాయం. ఇప్పుడైతే నాకు పిల్లలు కావాలనుంది. అమ్మ అని పిలిపించుకోవాలని ఆశగా ఉంది. ఒకప్పుడు పెళ్లే వద్దనుకున్నాను.. కానీ వైవాహిక బంధంలోకి అడుగుపెట్టాను. సినీ ఇండస్ట్రీలోకి రాకూడదనుకున్నాను.. కానీ వచ్చాను. బ్రేక్ తీసుకున్నప్పుడు కూడా మళ్లీ సినిమాలు చేయొద్దనుకున్నాను కానీ చేశాను. అందుకే జీవితం ఎప్పుడు? ఎలా? ఎటువైపు మలుపు తిరుగుతుందో మనం చెప్పలేం అంటోంది పద్మప్రియ. ఈమె అమృతం, కరుత పక్షికల్, మిరుగం, పళస్సి రాజాచ తమాషు, ఒరు తెక్కన్ తల్లు కేస్ వంటి మలయాళ చిత్రాలతో పాటు తంగ బీన్‌కల్, క్రాస్‌రోడ్ వంటి తమిళ సినిమాల్లోనూ యాక్ట్ చేసింది. 2014లో జాస్మిన్ షాను పెళ్లాడింది.



## నవంబర్ నుంచి 'దేవర2' షూటింగ్?

ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.

## మెగా అభిమానులకు అల్లు అరవింద్ క్షమాపణలు..

### చరణ్‌ను తక్కువ చేసి..!



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మెగా అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. రామ్‌చరణ్ ను చులకన చేసి మాట్లాడలేదని, తన మాటల్ని తప్పుగా అర్థం చేసుకుని ట్రోల్ చేస్తున్నారని వాపోయాడు. సోమవారం జరిగిన తండేల్ ఈవెంట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ.. ఈ మధ్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో నేను రామ్‌చరణ్ స్థాయి తగ్గించానని ట్రోల్ చేశారు. కానీ నేను దిల్ రాజుగారి పరిస్థితి గురించి మాత్రమే మాట్లాడాను. దిల్ రాజు ఒక్క వారం రోజుల్లోనే కష్టాలు, నష్టాలు, ఇన్‌కమ్ ట్యాక్సులు అన్నీ అనుభవించారన్నాను. ఇది ఉద్దేశపూర్వకంగా అనలేదు. అయినా దానికి కొందరు మెగా అభిమానులు ఫీలైపోయి నన్ను ట్రోల్ చేశారు. చరణ్ నాకున్న ఏకైక మేనల్లుడు. తను నాకు కొడుకులాంటోడు. నేను చరణ్‌కు ఏకైక మేనమామను. ఉద్దేశపూర్వకంగా నేను ఏదీ అనలేదు. మీ మనోభావాలు దెబ్బతినుంటే క్షమించండి. ఇక్కడితో ఆ విషయాన్ని వదిలేయండి అని అల్లు అరవింద్ కోరారు.



## లెక్కల మాస్టర్ 'లెక్క' తప్పు

అల్లు అర్జున్‌ను ఏకంగా సీనియర్ నటుడు ఎస్వి రంగారావుతో డైరెక్టర్ సుకుమార్ పోల్చడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లు అర్జున్ – సుకుమార్ కలయికలో తెరకెక్కిన పుష్ప 2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో శనివారం సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని , ఈసారి ఎలాంటి హడావిడి , ఆర్భాటాలు చేయకుండా చాల సింపుల్ గా , రహస్యంగా ఈవెంట్ జరిపారు. కాగా ఈవెంట్ లో సుకుమార్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ను ఏకంగా రంగారావుతో పోల్చడం పై చాలామంది విమర్శలు చేస్తున్నారు. భారతీయ చలన చిత్ర రంగంలోనే ఎస్వీఆర్‌ని కొట్టే ఆర్టిస్టు ఇప్పటి వరకూ పుట్టడు.. పుట్టబోడు. అలాంటి ఎస్వీఆర్ తో బన్నీని పోల్చడం ఏమాత్రం బాగాలేదు. ఒకవేళ అభిమానులు సుకుమార్ దగ్గర ఈ విషయాన్ని సరిగ్గా చెప్పినట్టే ప్రస్తావించి, తమ అభిమానాన్ని చాటుకొని ఉండొచ్చు. కానీ.. దాన్ని సుకుమార్ మనసులోనే దాచుకోవాల్సింది. ఎందుకంటే సుకుమార్ లాజిక్కుల్లో దిట్ట. ఎస్వీఆర్ బన్నీ.. పోలిక లేదు కదా.. అని మనసులోనే అనుకొని, దాన్ని అక్కడే నిక్షిప్తం చేయాల్సింది. దాన్ని అందరి ముందూ బయట పెట్టాడు. అప్పటికప్పుడు ఈ పోలిక వేదిక ముందున్నవాళ్లనీ, ముఖ్యంగా అల్లు అర్జున్‌నీ, ఆయన అభిమానుల్ని సంతోషపరిచి ఉండొచ్చు,. కానీ కాసేపయ్యాక ఆలోచిస్తే.. 'ఈ పోలిక ఎంత దారుణం' అని స్వయంగా సుకుమార్‌కే అనిపించి ఉండొచ్చు అని నెటిజన్లు కామెంట్స్ వేస్తున్నారు.

## నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ లైలా. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్న విశ్వక్ సేన్.. ఈసారి లైలాగా ఆకట్టుకోవడానికి రెడీ అవుతున్నారు. ఈ సినిమాలో లేడీ గెటప్ లో కనిపించనున్నాడు విశ్వక్ సేన్. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా ఇప్పుడు చిక్కుల్లో పడింది. లైలా సినిమాను బాయ్ కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. దానికి కారణం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటుడు పృథ్వి చేసిన కామెంట్స్.. సినిమా మొదలయ్యేటప్పుడు 150గొర్రెలు ఉన్నాయి. సినిమా చివరికి 11 గొర్రెలు అయ్యాయి అంటూ పృథ్వి చేసిన కామెంట్స్ ఇప్పుడు దుమారాన్ని రేపాయి. దాంతో సోషల్ మీడియాలో బాయ్ కాట్ లైలా అనే ట్యాగ్ ట్రెండ్ అవుతుంది. దీని పై హీరో విశ్వక్ సేన్, నిర్మాత సాహు క్లారిటీ ఇచ్చారు . ఈ మేరకు ఓ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. దాంట్లో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఆ పలాన వ్యక్తి స్టేజి మీద ఏం మాట్లాడుతాడు అనేది మేము ఎలా కంట్రోల్ చేయగలుగుతాం. ఆయన స్టేజ్ మీద మాట్లాడుతున్నప్పుడు నేను, నిర్మాత సాహు గారు చిరంజీవి గారిని రిసీవ్ చేసుకోవడానికి బయటకి వెళ్ళాము. ఫంక్షన్ అయిపోయిన తర్వాత ఇంటికి వెళ్లి చూస్తే సోషల్ మీడియా అంతా బాయ్ కాట్ లైలా అని కనిపించింది. మ్యాటర్ ఏంటి అని ఆరా తీస్తే అప్పుడు విషయం మాకు అర్థమైంది. ఆయన మాట్లాడుతున్నప్పుడు మేము అక్కడే ఉంటే కచ్చితంగా ఆపేవాళ్ళం లేదంటే అక్కడే క్షమాపణ చెప్పే వాళ్ళము. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి చదువు సంస్కారం నేను నేర్పియలేను కదా. స్టేజ్ మీద మాట్లాడిన ఆ వ్యక్తి అనుభవం అంతా వయసు లేదు నాకు. ఆయన అలా ఎందుకు మాట్లాడారు అనేది మాకు తెలియదు. సినిమాలో నటించాడు కాబట్టి స్టేజి మీదకి పిలిచి మాట్లాడమని చెప్పాము అంతేకానీ ఆయన ఏం మాట్లాడుతాడు అనేది మేము కంట్రోల్ చేయలేము. ఎవరో ఒకరు చేసిన తప్పుకు మా సినిమాను బలి చేయొద్దు అని మిమ్మల్ని రిక్వెస్ట్ చేయడానికి మీడియా ముందుకు వచ్చాము.. సినిమాలో ఎన్ని గొర్రెలు ఉంటాయో.. చివరకు వచ్చేసరికి కూడా అన్ని గొర్రెలు మాత్రమే ఉంటాయి. మా సినిమా ఈవెంట్ లో జరిగింది కాబట్టి నేను సారీ చెప్తున్నాను. దయచేసి మా సినిమాను చంపేయకండి. మాది సినిమా ఈవెంట్ రాజకీయాలు మాట్లాడకూడదు.. కానీ అనుకోకుండా అలా జరిగింది. నాకు రాజకీయాలు మాట్లాడేంత అనుభవం కూడా లేదు. ఆయన మాట్లాడేటప్పుడు నేను ఎదురుగా ఉన్నానని నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా.. అని విశ్వక్ సేన్ అన్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330